ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 10 జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## ఏసీబీ వలలో చిక్కిన పంచాయతీరాజ్ అధికారి

-రూ.10 వేల లంచం తీసుకుంటుండగా ఏఈ సతీష్ పట్టివేత
- ఎం-బుక్‌లో కొలతల నమోదుకు డబ్బు డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు



కరీంనగర్ క్రైం, జూలై 09 (ప్రజాజ్యోతి):ప్రభుత్వ పనుల్లో అవినీతికి పాల్పడుతున్న ఓ పంచాయతీరాజ్ అధికారి ఏసీబీ వలకు చిక్కా డు. రూ.10 వేల లంచం తీసుకుంటుండగా పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పైడి సతీష్‌ను కరీంనగర్ ఏసీబీ అధికారులు గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాంు.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల




## నూతన గ్రామ పంచాయతీ భవనానికి
# మోక్షం ఎప్పుడో, ?

- ఏళ్లుగా పెండింగ్‌లోనే అసంపూర్తి నిర్మాణం.
-శిథిల భవనంలోనే కొనసాగుతున్న పంచాయతీ పాలన.
- వెంటనే పనులు ప్రారంభించాలని  కోరుతున్న ప్రజలు,



ఎండపల్లి, జులై 09, ప్రజా జ్యోతి  గ్రామాభివృద్ధికి కేంద్ర బిందువుగా ఉండాల్సిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ఏళు ్ల గడుస్తున్నా పనులు ముందుకు సాగకపోవడంతో కొత్త  గ్రామ పంచాయతీ భవనం ఎప్పుడు పూర్తవుతుందో నని ప్రజలు ఎదురుచూస్తున్నారు,ప్రస్తుతం పంచాయతీ కార్యాలయం పాత భవనంలోనే



## నర్సరీల్లో పెంచే మొక్కలను సిద్ధం చేయాలి

## మైతాపూర్ లో నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం

: మహితాపూర్‌లో రూ.38 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం
: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్



## పోచమ్మ బోనాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



- వెంకట్రావుపేటలో ప్రత్యేక పూజలు

భీమారం:జూలై 9 ప్రజా జ్యోతి  జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

# తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను విస్తృతంగా ప్రోత్సహించాలి

... రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

...తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను విస్తృతంగా ప్రోత్సహించాలి

..మహారాష్ట్ర, కర్ణాటక వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలి

...సూపర్ ఎల్‌నినోను పంటల వైవిధ్యీకరణకు అవకాశంగా మలుచుకోవాలి

..వ్యవసాయం, సాగునీరు, వర్షపాతం పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్



**పెద్దపల్లి ప్రతినిధి జూలై-09 ప్రజా జ్యోతి:**సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు.కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ఇప్పటివరకు ఎగువ రాష్ట్రాల నుంచి ఎలాంటి ప్రవాహం రాలేదన్నారు. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో తాగునీటికి మాత్రమే సరిపడా నీరు అందుబాటులో ఉందన్నారు. గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్, సింగూరు, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఇప్పటివరకు వరద రాలేదని, వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాల అవకాశాలు లేవని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు.నిపుణుల అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో ఆగస్టులో మాత్రమే సాధారణానికి సమీపంలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జూలైలో 25 శాతం, ఆగస్టులో 9 శాతం, సెప్టెంబరులో 42 శాతం, అక్టోబరులో 55 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వచ్చే వరదలపైనే కృష్ణా, గోదావరి ప్రాజెక్టులు నిండే పరిస్థితి ఆధారపడి ఉందని, ఆ అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని తెలిపారు.గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు ప్రణాళికలు లేవని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి ఆదేశించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల పరిధిలో సాధ్యమైన మేరకు నీటిని తరలించి చెరువులు, కుంటలు నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపార ు.సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయ వద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం, జలాశయాల్లో నీటి కొరతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో పరిస్థితి వాస్తవమని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని అన్నారు.

## పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాలి కల్నల్ జయంత

### – అల్ఫోర్స్ సీబీఎస్ఈ పాఠశాలలో ఎన్సీసీపై ప్రత్యేక సమావేశం

**కరీంనగర్ టౌన్, జూలై 9( ప్రజాజ్యోతి )** విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావాలను పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తుందని 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జయంత అన్నారు. కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, ఏఎన్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్నల్ జయంత మాట్లాడుతూ దేశానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి ప్రధాన కర్తవ్యమని, సమాజంలో గుర్తింపు పొందడంతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి ఎన్సీసీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు దేశ రక్షణ, పౌర బాధ్యతలు, హక్కులు, విధులపై అవగాహన కల్పించాలని సూచించారు.ఎన్ సి సీ ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవా దృక్పథం పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు, 2026-27 విద్యా సంవత్సరంలో చేపట్టనున్న ఎన్సీసీ కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా




చర్చించారు. కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన వనరులు, భవిష్యత్ కార్యాచరణపై పాఠశాల ప్రతినిధులతో అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు, ఏఎన్‌ఓలు పాల్గొన్నారు.

## SIR ప్రక్రియ లోపాలను సరిచేసేందుకు గ్రామ పంచాయత ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**ఇల్లంతకుంట జూలై 9(ప్రజాజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో శుక్రవారం రోజు గ్రామ ప్రజలకు ఏలాంటి సమస్యలుతలెత్తకుండా ప్రక్రియను పారదర్శకంగా, సవ ర్థవంతంగా నిర్వహిం చేందుకు దరఖాస్తుల్లో ఉండే లోపాలను గుర్తించి వెంటనే సరిచేసేందుకు గ్రామ పంచాయతీ కార్యాలయంలోలి ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భ గా సర్పంచ్ మాట్లా డుతూ ఈ హెల్ప్ డెస్క్ ద్వారా దరఖాస్తుల పరిశీలన, అవసరమైన పత్రాల ధృవీకరణ, వివరాల్లోని పొరపాట్ల సవర లు, సందేహాల నివృత్తి చేయబడతాయని . గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించు కుని, అవసరమైన సవరణలు చేయించుకోగలరని తెలిపారు

## ఘనంగా తన్వి పుట్టినరోజు వేడుకలు



**తిమ్మాపూర్.జూలై 9 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల రిపోర్టర్ కొంపల్లి శాంతి కుమార్ హిమజ దంపతుల చిన్న కూతురు కొంపెల్లి తన్వి పుట్టినరోజు వేడుకలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు అరటి పండ్లు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,కొంపెల్లి శ్రీగీత, ప్రియా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర విజ్ఞప్తి ఎస్.ఐ.ఆర్ (సర్ )ఫారాలనువెంటనేసమర్పించం డి,అధ్యక్షులు.టి.డబ్ల్యూ.జె.ఏఫ్,యూనియ న్,వేములవాడ

**వేములవాడ,జులై,9:ప్రజాజ్యోతి.**వేములవాడ,నియోజకవర్గంలోని ఓటు కలిగినప్రతిపౌరుడుత ప్పకుండవిధిగాత మకు,బి. ఎల్.ఓ.లు.ఇచ్చినపారలునింపి కాలంలోబి.ఎల్.ఓ,లకుప్రభుత్వం పెట్టిన గడువు లోపల ఓటర్ పారం లు అప్పగించాలి.ఎన్నికల ప్రత్యేక సమగ్రస వరణ (సర్ ) ప్రక్రియలోభాగం గాప్ర తిఅర్హతకలిగినఓటరు తమఎస్ ఐఆర్ఫా రాన్నితప్పనిసరిగానింపి సమర్పించాల్సి ఉంది.స ంబంధితఅధికారులసమాచారం ప్ర కారంజూలై24చివరి గడువుముగి సినతర్వాతమరో అవకాశంఉండ కపోవచ్చనిఅధి కారులుహెచ్చరిస్తున్నారు. అంతేకాకుండాప్రస్తుతంసమర్పించినఫారాలను అధికారులుప రిశీలిస్తూ,ఏవై నాపొరపాట్లులే ఓదావివరాల్లోలోపాలుఉంటేవ ాటినిసరిదిద్దుకునేఅవ కాశాన్నికూ డాకల్పిస ్తున్నారు. కాబట్టి చివరి రోజు వరకు వేచి చూడ కుండావెంట నేఫారాల నుపూర్తిచేసిఅందజేయడంమం చిది.నిర్లక్ష్యంచేస్తే ఓటర్జాబిత ాలోపేరు,చి రునామా,ఇతరవివరాలకుసం బంధించిన ఇబ్బందులుఎదురయ్యే అవకాశంఉంది. ప్రతిఒక్కర ూఈవిషయా న్నిఅత్య ంతప్రాధాన్యతగాతీసుకుని ఎస్ఐఆర్,ారలనువెం టనేనింపిసమ ర్పించండి. ఈసమాచారాన్ని మీకుటుం బసభ్యులు,బంధువులు,స్నేహితులుమీకుతెలిసినఅన్నివాట్సాప్,గ్రూ పుల్లోఫార్వర్డ్,చేసిప్రతిఓటరికిచేరేలాసహకరించండి.

## శాతవాహనలో ఘనంగా బంజారాల 'తీజ్' ఉత్సవాలు



కరీంనగర్ కలెక్టరేట్, జులై 9 (ప్రజాజ్యోతి ) శాతవాహన విశ్వవిద్యాలయ లైబ్రరీ ప్రాంగణంలో బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వర్షాకాల సాంస్కృతిక పండుగ 'తీజ్ ఉత్సవాలు' గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. బంజారా సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలకు విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు హాజరవగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ పండుగ బంజారాల విశిష్ట సంస్కృతికి అద్దం పడుతుందని కొనియాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటూనే, తమ మూలాలను, సాంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. క్యాంపస్‌లో ఇలాంటి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య ఐక్యత, సృజనాత్మకత పెరుగుతాయని అన్నారు. ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ బంజారా సమాజం చాలా భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ తీజ్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఇది వారి సంస్కృతికి అద్దం పడుతుందని ఈ ఉత్సవాలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలన్నారు. అలాగే విశిష్ట అతిథులుగా ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్, ఆర్ట్స్, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ బంజారా సంస్కృతి కలకాలం నిలవాలంటే వారి ఆచార సంప్రదాయాలైన పండగలను వివిధ కార్యక్రమాలను జరుపుకోవాలని తెలిపారు. సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమాకాంత్ తదితరులు పాల్గొని వేడుకలను పర్యవేక్షించారు. అనంతరం ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన బంజారా విద్యార్థి సంఘం ప్రతినిధులను, విద్యార్థులను అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు విశ్వవిద్యాలయ అధికారులను, ఆచార్యులను సాంప్రదాయబద్ధంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు అనిల్, తరుణ్, రామక్రిష్ణ, వైష్ణవి, దివ్య బుల్లి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేయాలి.

**– ఆర్డీవో గంగయ్య సిబ్బందికి సూచన.**



**కాల్వ శ్రీరాంపూర్ జూలై 9 (ప్రజా జ్యోతి)** ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని బి ఎల్ వో లుగడువులోగా పూర్తి చేయాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య సూచించారు. కాలువ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు. గంగారం. పెగడపల్లి. గ్రామాల్లో ఆయన బిఎల్ ఓల ా.పనితీ రును గురువారం రోజున పరిశీలించారు. ఈయన వెంట తహసి ల్దార్ రాముడు. ఆర్ ఐ. వినోద్ .విఆర్వోలు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాల రుణాలను పెండింగ్‌లో ఉంచొద్దు

.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

...అర్హులైన ప్రతి బ్యాంకు ఖాతాదారుడికి సామాజిక భద్రత బీమా పథకాల ప్రయోజనం అందాలి

...డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశంలో బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-09 ప్రజా జ్యోతి:**ప్రభుత్వ ప్రాయోజిత పథకాల రుణ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా అర్హులైన వారికి వెంటనే రుణాలు మంజూరు చేసి యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని, తిరస్కరించాల్సి వస్తే సరైన కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాంకర్లను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్‌ఆర్‌సీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ పథకాల రుణాలు, వ్యవసాయ, ఎంఎస్ఎంఈ, పీఎం స్వనిధి రుణాల పంపిణీ, సామాజిక భద్రత పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల కింద వచ్చే రుణ దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేసి యూనిట్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, తిరస్కరించే దరఖాస్తులకు సరైన కారణాలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.పశుసంవర్ధక శాఖకు సంబంధించిన రుణాల మంజూరుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రుణాల మంజూరుకు అవసరమైన పత్రాల చెక్‌లిస్ట్‌ను సంబంధిత అధికారులు సిద్ధం చేసి దరఖాస్తుదారులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని, అవసరమైన పత్రాలతోనే దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ పంట రుణాల లక్ష్యంలో ఇప్పటివరకు 77 శాతం మాత్రమే సాధించామని, 91,002 మంది రైతులకు రూ.1,488 కోట్ల పంట రుణాలు అందించినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో లక్ష్య సాధన 65.9 శాతం మాత్రమే ఉండటం సంతృప్తికరంగా లేదని పేర్కొంటూ, అన్ని బ్యాంకులు ఈ రంగంలో రుణాల పంపిణీని పెంచాలని ఆదేశి చారు.జిల్లాలో రైతులకు రుణాల పంపిణీ మరింత పెరగాలని, ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులు వ్యవసాయం, ఎంఎస్ఎంఈ రంగాలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు. బ్యాంకుల వారీగా రుణాల పంపిణీపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.పీఏసీఎస్ (గ్రూజా) గోదాముల నిర్మాణానికి అవసరమైన రుణాలను అత్యవసరంగా మంజూరు చేయాలని, భూముల కేటాయింపు త్వరలో పూర్తవుతుందని, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా బ్యాంకులు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీలు), మెప్మా రుణాల్లో ఎన్‌పీఏ ప్రస్తుతం 0.8 శాతం మాత్రమే ఉందని, దీనిని 0.5 శాతం కంటే తక్కువకు తీసుకురావడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందన్నారు. మొండి బకాయిలను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు.పీఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులకు రుణాల పంపిణీని మరింత పెంచాలని కలెక్టర్ అన్నారు. మొదటి, రెండో విడత రుణాలను సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు మూడో విడత రుణాలు అందేలా బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (గ్రామీద్), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (గ్రావీజీజీద్) వంటి సామాజిక భద్రత పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అత్యధిక బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహిస్తున్న యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా అన్ని బ్యాంకులు తమ అర్హులైన ప్రతి ఖాతాదారుడికి ఈ బీమా పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో మరింత పెంపొందించేందుకు గ్రామస్థాయిలో విస్తృతంగా ఆర్థిక అక్షరాస్యత శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 53 శిబిరాలు, రామగుండం, పెద్దపల్లి, మంథని పట్టణ ప్రాంతాల్లో 342 శిబిరాలు నిర్వహించినట్లు అధికారులు వివరి ంచారు. ఈ కార్యక్రమాలను మరింత విస్తరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, నాబార్డ్ ఆర్బీఐ, ప్రతినిధులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయ అధికారులు, జిల్లా స్థాయి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్



**ధర్మారం,జూలై9(ప్రజా జ్యోతి న్యూస్):**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి,శ్రీలక్ష్మి సమేత బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు,ధార్మిక కార్యక్రమాల్లో ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ రూప్లా నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,బొడ్రాయి ప్రతిష్టాపన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యత,శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,డిసిసి కార్యదర్శి కొత్త నరసింహులు,సర్పంచ్ సంగీత,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయాలి

- గ్రామాలపై పూర్తి అవగాహనతో సర్పంచులు పనిచేయాలి
- గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే





కరీంనగర్ బ్యూరో,జూలై 9( ప్రజాజ్యోతి ) గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు, కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. గ్రామాలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు గ్రామాలపై పూర్తి స్థాయి అవగాహనతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ కె. అనిల్ కుమార్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీలు కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులపైనే ఆధారపడకుండా సొంత ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకునే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. గ్రామాల ఆర్థిక స్వావలంబన పెరిగితేనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న నిధులతో గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద కొత్తగా ప్రవేశపెట్టిన వీబీజీ--రామ్ జీ పథకం ద్వారా 318 రకాల అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని సర్పంచులు, కార్యదర్శులు సమర్థంగా వినియోగించుకుని గ్రామాల్లో మౌలిక వసతులు, ప్రజా సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీల విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, గ్రామపంచాయతీ ప్రొఫైల్ తయారీ, ఆదాయ వనరుల గుర్తింపు, రానున్న మూడు సంవత్సరాలకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిబద్ధతతో పనిచేస్తే ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ కే అనిల్ కుమార్, జెడ్పీ సీఈవో పవన్ కుమార్, డీపీఓ జగదీశ్వర్, డీఆర్డీఓ గీత, పంచాయతీరాజ్ డీఈ జనార్ధన్, మాస్టర్ ట్రైనర్లు, సర్పంచులు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

## - పిల్లల ఆరోగ్య రక్షణే లక్ష్యం - వైద్యాధికారి డా.సుష్మిత



ధర్మారం, జూలై9(ప్రజా జ్యోతి):జిల్లాలో జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (నేషనల్ డీవార్మింగ్ డే)ను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సుష్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు, బాలబాలికలు, యుక్తవయస్కులకు వయస్సుకు అనుగుణంగా అల్బెండాజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య సంస్థల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 13న ఏదైనా కారణాలతో మాత్రలు తీసుకోలేకపోయిన వారికి జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహించి తప్పనిసరిగా అల్బెండాజోల్ మాత్రలు అందజేస్తామని వెల్లడించారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం,ఎత్తు, బరువు పెరుగుదలలో జాప్యం,చదువుపై ఏకాగ్రత తగ్గడం,శారీరక,మానసిక ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని వైద్యాధికారి తెలిపారు. సంవత్సరానికి రెండుసార్లు అల్బెండాజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని చెప్పారు. ముఖ్య సూచనలు: 1--2 సంవత్సరాల పిల్లలకు వయస్సుకు అనుగుణంగా, 2--19 సంవత్సరాల వారికి పూర్తి అల్బెండాజోల్ మాత్ర అందజేయబడుతుంది. మాత్రను ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు లేదా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మాత్రమే తీసుకోవాలని సూచించారు. మాత్ర తీసుకున్న అనంతరం కొందరిలో స్వల్ప వికారం, కడుపు నొప్పి వంటి తాత్కాలిక లక్షణాలు కనిపించే అవకాశం ఉన్నప్పటికీ అవి సాధారణమేనని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని మాత్రలు తీసుకునేలా సహకరించాలని కోరారు. అలాగే ప్రజారోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని డా.సుష్మిత విజ్ఞప్తి చేశారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో నమూనా ఎన్నికలు



కరీంనగర్ టౌన్, జులై 9( ప్రజాజ్యోతి ) స్థానిక కొత్తపల్లి మండలం,పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి మంత్రి మండలిని ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి మరియు సాంస్కృతిక రంగానికి లీడర్లను మరియు డిప్యూటీ లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా పలు విధులను విద్యార్థులు నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమాజంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యత ను మరియు విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తులో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదని అన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా మరియు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రవీంద్రపాత్రో, భవాని, నిఖిల మరియు సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేంపాడులో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



మంథని, జూలై 09 (ప్రజాజ్యోతి): మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామంలో సర్పంచ్ గట్టయ్యయాదవ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద రూ. 5 లక్షలు సిమెంటు రోడ్డు నిర్మాణం కోసం మంజూరి కాగా ప్రారంభించిన కన్నాల సర్పంచ్ గట్టయ్య యాదవ్ ఈ సందర్భంగా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో మట్టి రోడ్లు లేకుండా సిమెంట్ రోడ్లు వేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఉప సర్పంచ్ గాదే దివ్య సంజీవరెడ్డి, వార్డు సభ్యులు తోట శ్రావణ్, చంద్రు పద్మ, రామగిరి సంపత్, కావటి రజిత, వంగల కీర్తన సుధాకర్, గ్రామ కార్యదర్శి కేశెట్టి మధుకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బండారి ప్రసాద్, ఐలి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత మరియు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ



తంగళ్ళపల్లి జులై 9 (ప్రజా జ్యోతి)తంగళ్లపల్లి మండలంలోని ఇంద్రనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని భరత్ నగర్ గ్రామం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తూ లబ్ధిదారుల ఇంటి స్థలాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు చిట్యాల దేవేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,సుద్దాల శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎడ్ల తిరుపతి,రాజిరెడ్డి,చిలుక పెళ్లి భాను,భరత్ నగర్ గ్రామ అధ్యక్షులుచిట్యాల నాగరాజు,ఇందిరానగర్ ఉపసర్పంచ్ నాగరాజు చెన్నమనేని ప్రశాంత్,వినీష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పాలక వర్గాల ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ లో 'సర్' ప్రక్రియపై పొలిటికల్ పార్టీలతో సమావేశం.



కరీంనగర్ కార్పొరేషన్, జులై 9(ప్రజా జ్యోతి ):-ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియకు పొలిటికల్ పార్టీల ప్రతి నిధులు కూడ సహకరి ంచాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపా లక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రి యలో పలు సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ఫీల్డ్ లెవల్ లో ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఆన్ లైన్ లో వివరాల నమోదు, ఓటర్ల దరఖాస్తు ఫారాల పూరించడం లాంటి తదితర సమస్యల పై పార్టీల ప్రతి నిధులు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ దృష్టికి తెచ్చారు. క్షేత్ర స్థాయిలో తలెత్తె వివిధ రకాల సమస్యలను ఎన్ని కల సంఘం దృష్టికి తీస్కెళ్లి పరిష్కారించేలా చర్యలు చేప డుతు న్నామని హామీ ఇచ్చారు. నగరపాలక సంస్థ పరిదిలో పారద ర్శకమైన ఓటర్ జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహాకరించి... ఎస్ఐఆర్ పక్రియను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీస్కోవాలని సూచించారు. ?ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగ ర పరిధిలో 'సర్' ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించే దుకు ఫీల్డ్ లెవల్ లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహాకరించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో వస్తున్న సమస్య లను జిల్లా ఎన్నికల అధికారితో పాటు ఎన్నికల సంఘం అధికా రుల దృష్టికి కూడ తీస్కెళ్తామని తెలిపారు. ఈ సమా వేశంలో పలువురు పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టులకు బెదిరింపులు

## – దొమ్మటి వెంకన్నపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



వీణవంక, జూలై 9 (ప్రజాజ్యోతి) ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ వార్తలు ప్రచురించినందుకు తమను బెదిరించారని ముగ్గురు జర్నలిస్టులు వీణవంక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. వల్లభాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్టు కుమార్ యాదవ్ కొంగల, అలాగే పాత్రికేయులు పొంతటి రవీందర్ మరియు రసీదును, దొమ్మటి వెంకన్న తమను తీవ్ర పదజాలంతో బెదిరించాడని ఆరోపిస్తూ పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదులు సమర్పించారు. బాధ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు, తమ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, వల్లభాపూర్ గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు శంకరయ్య, లక్ష్మి తమకు జరిగిన అన్యాయాన్ని జర్నలిస్టుల దృష్టికి తీసుకురాగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత అంశాలను సేకరించి వార్త ప్రచురించారు. ఈ వార్త వెలువడిన అనంతరం ఆగ్రహానికి గురైన దొమ్మటి వెంకన్న, మరో పాత్రికేయుడికి ఫోన్ చేసి వార్త రాసిన జర్నలిస్టులను ఉద్దేశించి తీవ్ర హెచ్చరికలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ బెదిరింపులకు సంబంధించిన ఫోన్ ఆడియో రికార్డును సాక్ష్యంగా పోలీసులకు అందజేసినట్లు కుమార్ యాదవ్ తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల విధి అని, విధి నిర్వహణలో భాగంగా వార్తలు రాసినందుకే బెదిరింపులకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. ఈ ఘటనతో తమ వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ సభ్యుల రక్షణపై కూడా ఆందోళన నెలకొన్నట్లు వెల్లడించారు.అదే ఘటనలో తమను కూడా బెదిరించారని ఆరోపిస్తూ పాత్రికేయులు పొంతటి రవీందర్, రసీదు కూడా వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులను బెదిరించడం మీడియా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్య అని పేర్కొంటూ, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఫిర్యాదులను స్వీకరించిన వీణవంక పోలీసులు ఘటనపై విచారణ ప్రారంభించినట్లు సమాచారం. సంబంధిత ఆధారాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపినట్లు తెలిసింది.

# ప్రభుత్వ విద్యపై నమ్మకంతో సొంత పిల్లలను సర్కార్ బడికి

## – సీఆర్పీ సాగర్ అందరికీ ఆదర్శం




ధర్మారం,జూలై 9(ప్రజా జ్యోతి న్యూస్): ప్రభుత్వ పాఠశాలలపై తనకున్న విశ్వాసాన్ని మాటల్లోనే కాకుండా చేతల్లోనూ చాటుతూ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్పీ) ఎదుల్ల ప్రేమ్ సాగర్ అందరికీ ఆదర్శంగా నిలిచారు.తన ఇద్దరు పిల్లలను పత్తిపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తన నమ్మకాన్ని చాటిచెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,అర్హత కలిగిన ఉపాధ్యాయులు,మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేస్తూ నిర్వహిస్తున్న "బడిబాట" కార్యక్రమానికి ఈ నిర్ణయం మరింత బలాన్ని చేకూర్చిందని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ,గత విద్యా సంవత్సరం నుంచే కాకుండా ఈ ఏడాది కూడా బడిబాట కార్యక్రమంలో సీఆర్పీ ప్రేమ్ సాగర్ ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికల కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు.అదే సమయంలో తన సొంత పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా ఇతర తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.సొంత పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన సీఆర్పీ ప్రేమ్ సాగర్‌ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ విద్యపై విశ్వాసం పెంపొందించేందుకు సీఆర్పీ ప్రేమ్ సాగర్ తీసుకున్న ఈ నిర్ణయం ఇతర ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అడ్మిషన్ల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి

## – ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన



మంథని, జూలై 09 (ప్రజాజ్యోతి): మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన అన్నారు. గురువారం మంథనిలోని బాలికల, బాలుర కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో కళాశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పనులను చేపడుతున్నామన్నారు. గత సంవత్సరంలో చేపట్టిన అడ్మిషన్ల కన్నా ఎక్కువగా అడ్మిషన్లు అయ్యేలా చూడాలన్నారు. అధ్యాపకులు విద్యార్థుల సంఖ్యను పెంచేలా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ఉంటేనే కళాశాలలు నిలబడతాయని, విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల నోట్ బుక్స్ తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు బాలోజీ, ఉషా, అధ్యాపకులు ఉన్నారు.

# సీఈఓ అశోక్ కుమార్ మృతి సహకార రంగానికి తీరని లోటు

### - మంథని పిఏసిఎస్ లో సంతాప సభలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని, జూలై 09 (ప్రజాజ్యోతి): మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శిగా విశిష్ట సేవలందించిన స్వర్గీయ మామిడాల అశోక్ కుమార్ మృతి సహకార రంగానికి తీరని లోటని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ అశోక్ కుమార్ రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసి అందరి అభిమానాన్ని చురగొన్నారని పేర్కొన్నారు. 17 సంవత్సరాలుగా సహకార సంఘం లో విధులు నిర్వహిస్తున్నాడని, సంఘ కార్యదర్శిగా ఈ ప్రాంత రైతాంగానికి ఎన్నో సేవలు అందిశీచారని అన్నారు. అశోక్ కుమార్ సౌమ్యుడు, మంచి ఆలోచనాపరుడు, ఓర్పుమంతుడని, ఉద్యోగ నిర్వహణలో అశోక్ అకాల మరణం చెందడం బాదాకరమని అన్నారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ల సహాయ సహకారాలతో అశోక్ కుమార్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. అశోక్ కుమార్ కుటుంబం ఈ భాదను తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్ధించారు. మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ అశోక్ కుమార్ ఆకస్మిక మృతి ఈ ప్రాంత రైతులకు తీరని లోటని, తమ పార్టీ ద్వారా అశోక్ కుటుంబానికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. టీజీఈఅర్సి సలహాదారు శశిభూషణ్ కాచే మాట్లాడుతూ అశోక్ కుమార్ గుండె పోటుతో మరణించడం బాధాకరమని అన్నారు. సంఘాన్ని ఆర్ధికంగా పరిపుష్టి సాధింప చేయడంలో అశోక్ కృషి ఎనలేనిదని అన్నారు. ఏ ఉద్యోగి అయిన విధి నిర్వహణలో ఒత్తిడిని జయించాలని, ఉద్యోగంలోని సమస్యలను వ్యక్తిగత సమస్యగా భావిశీచరాదని అన్నారు. సభలో పాల్గొన్న సంఘ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు, పలువురు నాయకులు అశోక్ కుమార్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ భగవంతుడు వారికి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, ఉడుత మాధవి-పర్వతలు యాదవ్, దాసరి లక్ష్మి-మొండయ్య, మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ, డిఈ సందేబోయిన శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎక్కటి అనంత రెడ్డి, నాయకులు గడ్డం పోషం, వేల్పుల గట్టయ్య, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, బెజ్జంకి సదానంద్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, పైడాకుల రాకేశ్, గుడెల్లి మధుమోహన్, నారమల్ల చిన్నయ్య, మోతుకూరి సాగర్, రాగం అశోక్, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బస్సు- బోలెరో ప్రమాదంలో ఒకరి మృతి.. ఇద్దరికి సీరియస్.. వరంగల్ తరలింపు: ప్రభుత్వ విప్

### -అనుపురం రోడ్డు ప్రమాదంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి
### -బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: విప్ ఆది శ్రీనివాస్ భరోసా
### -జిల్లా ఎస్పీతో కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



వేములవాడ,జులై,9:ప్రజాజ్యోతి.వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బొలెరో వాహనం, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో గాయపడి వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా ఎస్పీ మహేష్ బి, గీతేతో కలిసి ఆయనపరామర్శించారు,బాధితులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో బొలెరో వాహనంలో కూలీలు ఉన్నారని, వారిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు త్రీవ్రంగా గాయపడిన ఆ ఇద్దరిని మెరుగైన వైద్య చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారుబాధితులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.



# ఘనంగా శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవం



సుల్తానాబాద్ జులై 9 ( ప్రజా జ్యోతి ) సుల్తానాబాద్, జూలై 9: పట్టణంలోని స్వప్న కాలనీలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సుప్రభాత శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవ మహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకుని శ్రీ శిర్డీ సాయిబాబా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు ఈ వేడుకలకు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధన నాయక దామోదర్ రావు, కాంగ్రెస్ నాయకుడు అమ్మిశెట్టి తిరుపతి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని సాయిబాబాను ప్రార్థించారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాటేటి కృష్ణప్రియ సంజీవ్, ఎడవెల్లి భారతి రాంరెడ్డి, మాడూరి అరుణ ప్రసాద్, చకిలం రమాదేవి సత్యనారాయణ, జూలూరి సునీతారాణి అశోక్, వెంగళదాస్ రజని--శ్రీధర్, యెల్లెంకి విజయ--వైకుంఠం, ముస్త్యాల లావణ్య--నాగేశ్వర్, కట్ల శారద--సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేదపండితులు బ్రహ్మశ్రీ ఉప్పరమల్యాల లక్షణశర్మ వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించగా, బ్రహ్మశ్రీ గూడ రమేష్ శర్మ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టి మహోత్సవాలను విజయవంతం చేశారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థుల ఎంపిక



సుల్తానాబాద్, జూలై 9:( ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన అండర్-17 బాల, బాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ (ఐపీఎస్) విద్యార్థులు ప్రతిభ చాటుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

విద్యార్థులు డి. ప్రియదర్శిని, వై. సమన్విత, బి. మణికంఠ ఉత్తమ ప్రదర్శన కనబర్చి ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు కోచ్ బొల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఐపీఎస్ యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, సతీష్, జ్యోతి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## గ్రామ గ్రామాన సత్సంగాలు.. ఇంటింటికి శ్రీరామ హృదయ కలశాలు

– చిన్న జీయర్ స్వామి 70వ జయంతి సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు



సుల్తానాబాద్, జూలై 9: (ప్రజా జ్యోతి) అపర రామానుజులైన శ్రీశ్రీశ్రీ దండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి 70వ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృత స్థాయిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శ్రీశ్రీశ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామి తెలిపారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.లోకకల్యాణం కోసం ప్రతి గ్రామంలో సత్సంగాలు, భజనలు, పారాయణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొంది ంచినట్లు తెలిపారు. అలాగే "శ్రీరామ హృదయ కలశాలు" ఇంటింటికీ తీసుకెళ్లి భక్తుల నుంచి బియ్యపు గింజలను సేకరించి, వాటిని గ్రామ దేవాలయ అర్చకులకు అందజేసి భగవంతునికి నివేదించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.ఈ కలశాలను దైవ స్వరూపంగా భావించి భక్తులు పూజించాలని, వాటి ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి నుంచి అమావాస్య వరకు, జూలై 29 నుంచి 15 రోజులపాటు తెలంగాణలో, అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రతినిధులు జువ్వాడి భాస్కరరావు, సుజాత, కంది విజయ్ రెడ్డి, సాదుల సుగుణాకర్, సునీత, మండల రాజు, హరిప్రియ, మూల రమాదేవి, స్వప్న, ఉమ్మారెడ్డి, అశోక్ రావు, రఘునందన్ రావు, చంద్రశేఖరరావు, అర్చకులు కొండపాక సత్యనారాయణ, కాందూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు చెక్కుల పంపిణీ



కొడిమ్యాల, జూలై 9, (ప్రజాజ్యోతి): మండలం రామకిష్టాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పశువుల షెడ్లు నిర్మించుకున్న పాడి రైతులకు సర్పంచ్ నేరెళ్ల మహేష్ గురువారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, వార్డు సభ్యులు రమణారెడ్డి, సురేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలయ్య, పాడి రైతులు మల్లేష్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల్లో పెంచే మొక్కలను సిద్ధం చేయాలి

– కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్ కార్పొరేషన్, జులై 9(ప్రజా జ్యోతి ):-వన మహోత్సవానికి నగరపాలక సంస్థ నర్సరీల్లో పెంచే మొక్కలను సిద్ధం చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " వన మహోత్సవ " కార్యక్రమంలో భాగంగా గురువారం కరీంనగర్ నగరంలోని పద్మానగర్ బుల్ సెమన్ సెంటర్ ఆవరణలో గల నగరపాలక సంస్థ "నర్సరీ" ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. నర్సరీ పరిసరాల్లో పర్యటించి.. పెంపకం చేస్తున్న వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలతో పాటు ఇతర మొక్కలను తనిఖీ చేసి పరిశీలించారు. నగరపాలక సంస్థ పరిదిలో చేపట్టబోయే " వన మహోత్సవానికి" నర్సరీల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మొక్కల రకాలు, వాటి సంఖ్యా వివరాలను ఇంజనీరింగ్ అధికారులు, నర్సరీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ?పండ్ల మొక్కలు ?పూల మొక్కలు ?ఔషధ మొక్కలు వారిగా ప్రస్తుతం ఎన్ని మొక్కలు సిద్ధంగా ఉన్నాయనే నివేదికను సేకరించారు. నర్సరీ లో పెంపకం చేస్తున్న మొక్కల సంరక్షణ చర్యల పై ఆరా తీశారు. పలు సూచనలు చేస్తూ... ఇంజనీరింగ్ అధికారులు, నర్సరీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ పరిదిలో చేపట్టబోయే "వన మహోత్సవం" ను అధికారులు ప్రతిష్టాత్మకంగా తీస్కోవాలన్నారు. నగర వ్యాప్తంగా వివిధ పద్దతుల్లో మొక్కలు నాటేందుకు నిర్దేశించుకున్న లక్ష్యానికి సరిపడా నర్సరీల మొక్కలను సిద్ధం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా నర్సరీల్లో పెంచే మొక్కల సంరక్షణ చర్యల పై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని నర్సరీ సిబ్బందిని హెచ్చరించారు. నగర వ్యాప్తంగా చేపట్టే " వన మహోత్సవానికి " గుర్తించిన స్థలాల ప్రకారం మొక్కలు నాటేందుకు గుంతలను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికా ులను ఆదేశించారు. ఈ సీజన్ లో పెద్ద సంఖ్యలో వివిధ పద్దతుల్లో మొక్కలు నాటేందుకు అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. గుర్తించిన స్థలంలో ఉన్న సాయిల్ కు అనువైన మొక్కలను ఎంపిక చేయాలని... నాటిన ప్రతి మొక్క జీవించేలా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గుంతలు తీసిన స్థలాల్లో మొక్కలు నాటే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశి ంచారు. నగరపాలక సంస్థ నర్సరీలను మరింతగా అభివృద్ధి చేసి, భవిష్యత్తు అవసరాలకు సరిపడా పెద్ద సంఖ్యలో నాణ్యమైన మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు, నర్సరీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఈ లచ్చిరెడ్డి, ఏఈ నర్మధ, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఓటర్ల సవరణ ప్రక్రియను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్





కరీంనగర్ కార్పొరేషన్ జులై 9(ప్రజా జ్యోతి ):- ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ మ్యాపింగ్ ప్రక్రియను గురువారం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ క్షేత్రస్థాయిలో సందర్శించి తనిఖీ చేశారు. నగరంలోని జ్యోతినగర్, మంకమ్మ తోట, రేకుర్తి తదితర డివిజన్ల పరిధిలోని ప్రాంతాలలో పర్యటించి బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు, మార్పుల ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఎస్ఐఆర్ వేగవంతం, ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, వివరాల నమోదు తదితర విషయాల పై బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ పరిదిలో ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. నిర్దేశిత గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి బిఎల్ఓ వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలని, నగరంలో ఎక్కడా ఎవరూ విస్మరణకు గురికాకుండా ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా సర్వే చేయాలన్నారు. సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డేటాను ఎలాంటి తప్పులు, సాంకేతిక లోపాలు లేకుండా ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా వంద శాతం పారదర్శకంగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో, బూత్ లెవల్ అధికారులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# అనుపురం రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి

## బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా ఎస్పీతో కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన ప్రభుత్వ విప్



**వేములవాడ,జులై,9:ప్రజాజ్యోతి.** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఒకరు మృతి చెందడం పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాద వివరాలను పరిశీలించిన అనంతరం జిల్లా ఎస్పీతో కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఆది శ్రీనివాస్, అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు...బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు.మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన వ్యవసాయ కూలీలు తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ ప్రాంతంలో నాట్లు వేసే పనులు ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందిందని తెలిపారు. అనుపురం వద్ద స్పీడ్ బ్రేకర్ సమీపంలో నెమ్మదిగా వెళు _న్న టాటా ఏస్ వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసుల ప్రాథమిక అంచనా ఉందన్నారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐలతో పాటు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి క్షతగాత్రులకు చికిత్స అందించే ఏర్పాట్లు చేశారని తెలిపారు.గాయపడిన వారిలో ఇద్దరికి తీవ్ర తల గాయాలు ఉన్న నేపథ్యంలో వైద్యుల సూచన మేరకు వారిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సంబంధిత వైద్యాధికారులు, ఆసుపత్రి సూపరింటెం డెంట్‌లతో మాట్లాడి బాధితులకు అత్యవసర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ప్రస్తుతం వేములవాడ, సిరిసిల్ల ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులందరికీ ప్రభుత్వం తరపున నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కొందరికి ఎముకలు విరగడం, చేతులు, కాళ్లకు గాయాలు కావడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ వైద్య బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పరిగణించి బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపడతామని, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమా, వాహన భద్రతా లోపమా లేదా ఇతర కారణాల వల్ల ప్రమాదం జరిగిందా అనే అంశాలను పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపా రు... విచారణలో తేలిన అంశాల ఆధారంగా బాధ్యులపై చట్టప రమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పొట్టకూటి కోసం సుదూర ప్రాంతం నుంచి వచ్చిన పేద కార్మికులు ప్రమాద ానికి గురికావడం అత్యంత బాధాకరమని పేర్కొన్న ఆది శ్రీనివాస్, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. అవసరమైతే మరింత మెరుగైన చికిత్స కోసం ఇతర ప్రత్యేక వైద్య కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.భవిష్యత్తులో ఇటువంటి ఘటన లు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతకు సంబంధించిన చర్య లను మరింత బలోపేతం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఏసీబీ వలలో చిక్కిన పంచాయతీరాజ్ అధికారి

## -రూ.10 వేల లంచం తీసుకుంటుండగా ఏఈ సతీష్ పట్టివేత
## - ఎం-బుక్‌లో కొలతల నమోదుకు డబ్బు డిమాండ్
## - ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు



**కరీంనగర్ క్రైం, జూలై 09 (ప్రజాజ్యోతి):**ప్రభుత్వ పనుల్లో అవినీతికి పాల్పడుతున్న ఓ పంచాయతీరాజ్ అధికారి ఏసీబీ వలకు చిక్కాడు. రూ.10 వేల లంచం తీసుకుంటుండగా పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పైడి సతీష్‌ను కరీంనగర్ ఏసీబీ అధికారులు గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న పైడి సతీష్ గతంలో గంగాధర మండల ఏఈగా పనిచేశారు.ఎంజీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులకు సంబంధించిన సీసీ వర్క్స్ కొలతలను ఎం-బుక్‌లో నమోదు చేసి, వాటిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్‌కు పంపించేందుకు రూ.10 వేల లంచం డిమాండ్ చేశారు.ఈ క్రమంలో ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ రేంజ్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఆ డబ్బు నిందితుడి టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం సీటు కింద లభించినట్లు ఏసీబీ వెల్లడించింది.ప్రభుత్వ విధులను దుర్వినియో గం చేసి అక్రమ ప్రయోజనం పొం దేందుకు ప్రయత్నించిన ందుకు ఏఈపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ఎస్పీఈ,ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు.లంచం అడిగే ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి: చల్మెడ లక్ష్మీనరసింహారావు



**భీమారం: జులై 9ప్రజాజ్యోతి** ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఓటరికి అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజ కవర్గ ఇన్‌చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు.గురువారం భీమారం మండల కేంద్రంతో పాటు దేశాయిపేట, కమ్మరిపేట, పసునూరు, గోవిందారం, మోత్కురావుపేట, రాజలింగంపేట గ్రామాల పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లకు ఓటర్ల జాబితాపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో సమన్వయంగా పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలి

## మేడిపల్లిలో బీఆర్ఎస్ బూత్ ఏజెంట్ల సమావేశం

**మేడిపల్లి: జూలై 9 ప్రజా జ్యోతి** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం మేడిపల్లి మండల కేంద్రంతో పాటు దమ్మన్నపేట, వల్లంపల్లి, మాచాపూర్ గ్రామాల పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లకు ఓటర్ల జాబితాపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో సమన్వయంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మండల సీనియర్ నాయకు లు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజ



**కథలాపూర్, జులై 9(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తాండ్రియాల గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.12 లక్షలతో చేపట్టే భవన నిర్మాణ పనులకు పంచాయతీ పాలకవర్గం సభ్యులు శంకుస్థాపన చేశారు. చిన్నారులకు మెరుగైన విద్య, పోషకాహార సేవలు, గర్భిణులు, బాలింతలకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ఈ నూతన భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ శివాని రం జిత్, ఉపసర్పంచ్ జనార్దన్, కార్యదర్శి రవీందర్, కరోబార్ సాగర్, వార్డు సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్,



**ఎండపల్లి,జులై 09, ప్రజా జ్యోతి,** జమ్మూ,కాశ్మీర్‌లో జరుగుతున్న పవిత్ర శ్రీ అమర్నాథ్ యాత్రలో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి సుమారుగా 14 కిలోమీటర్లు క్లిష్టమైన కాలినడకన ప్రయాణించి, శ్రీ అమర్నాథ్ జీ మంచులింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వారు తెలిపారు. అలాగే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని, ధర్మపురి నియోజకవర్గానికి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని శ్రీ అమర్నాథ్ స్వామివారిని వేడుకున్నట్లు, పేర్కొన్నారు.

## ఎరువు, విత్తన దుకాణాల్లో తనిఖీలు

### – రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశం



**మేడిపల్లి జూన్ 9 ప్రజా జ్యోతి** మండలంలోని వివిధ గ్రామాల్లోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఎం.డి. షాహిద్ అలీ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించి, రైతుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని డీలర్లకు సూచించారు. నిబంధనలు పాటించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకుని, పంట సీజన్ పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనివార్య పరిస్థితులు ఎదురైనప్పుడు రసీదుల ఆధారంగా అవసరమైన సహాయం పొందే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనానికి మోక్షం ఎప్పుడో, ?

- ఏళ్లుగా పెండింగ్‌లోనే అసంపూర్తి నిర్మాణం.
- శిథిల భవనంలోనే కొనసాగుతున్న పంచాయతీ పాలన.
- వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతున్న ప్రజలు,




**ఎండపల్లి, జులై 09, ప్రజా జ్యోతి** గ్రామాభివృద్ధికి కేంద్ర బిందువుగా ఉండాల్సిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ఏళ్లు గడుస్తున్నా పనులు ముందుకు సాగకపోవడంతో కొత్త గ్రామ పంచాయతీ భవనం ఎప్పుడు పూర్తవుతుందో నని ప్రజలు ఎదురుచూస్తున్నారు,ప్రస్తుతం పంచాయతీ కార్యాలయం పాత భవనంలోనే కొనసాగుతోంది. ఆ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు, సిబ్బంది, ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పైకప్పు గదుల నుంచి నీరు కారడం, గదులు ఇరుకుగా ఉండటం, తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజలకు సేవలు అందించడంలో కూడా ఆటంకాలు ఎదురవుతున్నాయి.నూతన పంచాయతీ భవన నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు సిద్ధమైనప్పటికీ,కొంత నిర్మాణం చేపట్టినప్పటికీ ఇతర సాంకేతిక కారణాలతో పనులు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై సంబంధిత అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడంతో గ్రామస్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ, అత్యంత అవసరమైన పంచాయతీ భవనం నిర్మాణం మాత్రం పెండింగ్‌లో ఉండటం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేసి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు,నూతన పంచాయతీ భవనం నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఒకే చోట మెరుగైన సేవలు అందడమే కాకుండా గ్రామ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ నిర్మాణ పనులకు సంపూర్తిగా నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు



## పోచమ్మ బోనాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### – వెంకట్రావుపేటలో ప్రత్యేక పూజలు



**భీమారం:జూలై 9 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. మహోత్సవంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్.

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రీనివాసులు.

**వేములవాడ,జులై,9:ప్రజాజ్యోతి.**వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడిన నలుగురు నిందితులను వేములవాడ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు.అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:ా–1: ఆడెపు రవి అలియాస్ చోరు రవి, తండ్రి: శ్రీనివాస్, వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: పెయింటర్, నివాసం: హెచ్.నెం.12–2–33, బి.వై.నగర్, సిరిసిల్ల పట్టణం.ా–2: గాజులవేణి అరుణ్ కుమార్, తండ్రి: రమేష్, వయస్సు: 23 సంవత్సరాలు, నివాసం: కొలనూర్ గ్రామం, కొనరావుపేట మండలం.ా–3: ఈగ కృష్ణ, తండ్రి: భాస్కర్, వయస్సు: 27 సంవత్సరాలు, నివాసం: బి.వై.నగర్, సిరిసిల్ల పట్టణం.ా–4: గాజుల హేమంత్, తండ్రి: రమేష్, వయస్సు: 20 సంవత్సరాలు, నివాసం: కొనరావుపేట గ్రామం, కొనరావుపేట మండలం.ఈసందర్భంగా ప్రజలకు సూచనలు చేస్తూ, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఎక్కువ రోజుల పాటు ఇంటికి దూరంగా ఉండే సందర్భంలో సమీప బంధువులు లేదా నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా, అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో నేరాలను మరింత సమర్థవంతంగా నియంత్రించగలమని డిఎస్పీ పేర్కొన్నారు.

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా వట్టిమల్ల శ్రీనివాస్



రాయికల్,జూలై 09 (ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు,జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జి డా. భోగ శ్రావణి ఆదేశాల మేరకు రాయికల్ మండల ప్రధాన కార్యదర్శిగా వట్టిమల్ల శ్రీనివాస్‌ను నియమించారు. ఈ సందర్భ ంగా పార్టీని మండల వ్యాప్తంగా మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలతో కలిసి కృషి చేయాలని నాయకులు సూచించారు.నూతన బాధ్యతలు చేపట్టిన వట్టిమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అన్న వేని వేణు, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు డా. తిరుపతి నాయక్,రాయికల్ మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, బూత్ అధ్యక్షులు బోగ్గ యిని నరేందర్, పల్లికొండ రవికిరణ్, సీనియర్ నాయకులు గంగస్వామి, రాజు, పసుపునూరి శ్రీనివాస్, పందిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మైతాపూర్ లో నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం

: మహితాపూర్‌లో రూ.38 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

– ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్,జూలై 09 (ప్రజా జ్యోతి) గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం మహితాపూర్ గ్రామంలో గురువారం రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి, రూ.8 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహితాపూర్ గ్రామానికి 44 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశమే తన కోరిక అని పేర్కొన్నారు.తొంబర్రావుపేట్ వద్ద తూమ్ ఏర్పాటు చేయడంతో రాయికల్ నుంచి బోర్నపల్లి వరకు తాగు, సాగునీటి సమస్య పరిష్కారమైందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా నిధులు, రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.త్వరలో ఇందిరమ్మ ఆరోగ్య బీమా, కొత్త పెన్షన్లు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. జగిత్యాల మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో 750 పడకల ఆస్పత్రి త్వరలో ప్రారంభం కానుందని, మహిళా డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదాతో పాటు కొత్త వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్, ఈజీఎస్, హామ్ రోడ్లకు అత్యధిక నిధులు జగిత్యాల నియోజకవర్గానికే మంజూరయ్యాయని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు,సఫాయి కార్మికుడు స్వామి గృహప్రవేశానికి హాజరై ఎమ్మెల్యేకు చీరతో సత్కరించారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గజంగి నందయ్య, సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్‌రెడ్డి,ప్యాక్స్ ఛైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఎమ్మార్వో నాగార్జున, డీఈ మిలింద్, మాజీ జడ్పీటీసీ గోపి రాజరెడ్డి,మాజీ ఏఎంసీ ఛైర్మన్ గన్నె రాజరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రావు,ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవనం కబ్జాపై చర్యలు తీసుకోండి: మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

మండల పరిషత్ కార్యాలయంలో బి ఆర్ ఎస్ నేతలు, గ్రామస్తుల వినతి

ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో అధికారులు విఫలమైతే నిరసనలు తప్పవు




బీర్‌పూర్, జూలై 9 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవనం కబ్జాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు, గ్రామస్తులు కలిసి మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నెంబర్ 22 (హౌస్ నెంబర్ 3-96) లో అంగన్ వాడీ భవనం ఉన్నట్లు ఎమ్మార్వో నివేదిక ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అంగన్‌వాడీ టీచర్ భోగ లత ఆసరాగా చేసుకొని, పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి భోగ సత్తయ్య ఆ బిల్డింగ్‌ను కబ్జా చేసి అక్రమంగా మద్యం అమ్ముతున్నారని ఆరోపించారు. మొన్నటి ప్రజావాణిలో కలెక్టర్ కబ్జాను తొలగించాలని ఆదేశించినా క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యమన్నారు

## ఉచిత ఉపాధి శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్ వరప్రసాద్

టాటా స్ట్రైవ్ శిక్షణా కేంద్రంలో వివోఏలకు అవగాహన



మెట్ పల్లి, జూలై 9,ప్రజా జ్యోతి: ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట శివారు ప్రాంతంలోని టాటా స్ట్రైవ్ శిక్షణా కేంద్రంలో అందిస్తున్న ఉచిత ఉపాధి శిక్షణ కోర్సులను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వరప్రసాద్ సూచించారు. బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, ఏసీ టెక్నీషియన్,సోలార్ టెక్నీషియన్ వంటి కోర్సులు ఉపాధి అవకాశాలకు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్య శిక్షణ పొందిన వారికే మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ప్రతి గ్రామం నుంచి సర్పంచులు నిరుద్యోగ యువతను శిక్షణ కేంద్రానికి పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మహిళా సంఘాల సభ్యులు కూడా ఈ అవకాశాలపై అవగాహన పెంచి అర్హులైన యువతను ప్రోత్సహించాలని సూచించారు. పేదరికం, నిరుద్యోగ సమస్యలను అధిగమించడంలో నైపుణ్యాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణ ద్వారా యువత తమ జీవితాలను మార్చుకునే అవకాశం ఉందని, అందుబాటులో ఉన్న ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, శిక్షణా కేంద్రం ప్రతినిధులు సతీష్, రాజ్ కుమార్,రాజశేఖర్, జానకీరామ్,ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు కౌశిక్, గీతారెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, శిక్షణ కేంద్రం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీలపై అప్రమత్తంగా ఉండాలి : కొడిమ్యాల పోలీసులు




కొడిమ్యాల, జూలై 9,(ప్రజాజ్యోతి): మండల పరిసర గ్రామాల్లో ఇటీవల జరుగుతున్న చోరీల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొడిమ్యాల పోలీసులు తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే వారు నగదు, బంగారం, వెండి ఆభరణాలు, విలువైన పత్రాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. అలాగే బలమైన తాళాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.